# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 363 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.08.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# "ఇది కలియుగం కాదు... ఇది మోడీ యుగం!"

## భారతదేశానికి కనుపాపలా మోడీ రక్షణ!

## పాకిస్తాన్‌కు గుణపాఠం - ఆపరేషన్ సింధూర్ ఘనవిజయం





**నివాస్ న్యూస్, మే 7 ఎ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి**

భారత భూభాగంపై ఉగ్రతలను నాశనం చేయాలన్న సంకల్పంతో భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతమైంది. జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రదాడికి గట్టి ప్రతీకారం చెల్లించిన భారత సైన్యం, పాకిస్తాన్ మద్దతుతో నడిచిన తొమ్మిది ఉగ్ర స్థావరాలను ఖచ్చితంగా ధ్వంసం చేసింది. ఈ సందర్భంగా అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ స్పందిస్తూ "ఇది కలియుగం కాదు... ఇది మోడీ యుగం!" "మోడీ అంటే మాయ చేసే శక్తి కాదు – దేశ భద్రత కోసం ప్రాణం పోసే ఇగపురుషుడు!" అయోధ్య మందిర నిర్మాణం మొదలు... ఇప్పుడు ఉగ్రవాద నిర్మూలన దాకా, మోడీ నేతృత్వం భారత దేశ చరిత్రను తిరగరాస్తోంది. పాకిస్తాన్ వంటి దేశాల కవ్వింపు చర్యలకు భయపడని శక్తి మోడీ నేతృత్వంలోని భారతదేశానికి ఉందని చుంచు కుమార్ స్పష్టం చేశారు.

భారత దేశం అంటే:

క్షణాల్లో క్షిపణులు దించే విజ్ఞాన శక్తి!

శత్రువులను మట్టికరిపించే వైరభవ శక్తి!

భద్రత కోసం గర్వంగా నిలిచే సైనిక శక్తి!

చుంచు కుమార్ హెచ్చరికలు పాకిస్తాన్‌కు:

"ఇప్పటికైనా జాగ్రత్త పడకపోతే, పాకిస్తాన్ అనే దేశం భవిష్యత్తులో వర్ణ పటముపైనా ఉండకపోవచ్చు. మోడీ ఉన్నంతకాలం భారత్ కంటికి రెప్పలా రక్షించబడుతుంది. మళ్లీ మన దేశాన్ని కవ్వించే ప్రయత్నం చేస్తే... ఊరు చూస్తూ ఉండదు!"

శక్తివంతమైన పద్యాలు – చుంచు కుమార్ స్వరంలో:

"యుద్ధం అంటే భారత్‌కు కష్టం కాదు పాకిస్తాన్‌కు అది పతనం!" "భారతం అనుభవమనే అస్త్రంతో శత్రువులను నశింపజేస్తుంది!"

ఇది మోడీ యుగానికి నాంది!

మోడీ నేతృత్వంలో భారత సైన్యం చూపిన ధైర్యం, విజ్ఞత దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేసింది. ప్రతి భారత పౌరుడూ ఈ సమయంలో దేశ భద్రత కోసం మోడీకి అండగా నిలవాలని,ఉగ్రవాద నిర్మూలన దిశగా చొరవ తీసుకోవాలని చుంచు కుమార్ పిలుపునిచ్చారు. మోడీ యుగం ప్రారంభం – శత్రువుల ఊపిరి పతనం!






# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రధాని మోడీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7**

పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల అనంతరం రాష్ట్రపతితో ప్రధాని సమావేశం. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యకు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వివరించిన ప్రధాని.

# కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష!

## ఆపరేషన్ సింధూర్ అప్రమత్తమైన తెలంగాణ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7**

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా ఉగ్రవాదులపై భారత సైన్యం మెరుపు దాడులు కొనసాగుతున్న తరుణంలో, హైదరాబాద్ వ్యూహాత్మకంగా కీలక ప్రాం తంగా ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. ఉదయం 11 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమీక్షలో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సహా ఇతర కీలక విభాగాల ఉన్నతాధికారులు హాజరవుతారు. తాజా పరిస్థితులను పరిగణలోకి తీసుకుని అన్ని విభాగాలకు అప్రమత్తత, సమన్వయంపై సీఎం దిశానిర్దేశాలు ఇవ్వనున్నా రు.ఇదే సందర్భంలో ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ చేరుకోవాలని సీఎం సూచించినట్లు సమాచారం. దేశ రక్షణకు సంబంధించి హైదరాబాద్ కీలక కేంద్రంగా ఉండటంతో, కేంద్రంతో సమన్వయానికి రాష్ట్ర స్థాయిలో పూర్తిస్థాయి సిద్ధత అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. సాయంత్రం జరగనున్న మాక్ డ్రిల్‌ను కూడా సీఎం రేవంత్ స్వయంగా పర్యవే క్షించనున్నారు. ఏ చిన్న అనూహ్య పరిణామాలకైనా రాష్ట్ర యంత్రాంగం సిద్ధంగా ఉండేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారు.

# భారత వైపు చూస్తే మామూలుగా ఉండదు ఎంపీ డీకే అరుణ.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా భారత వైపు చూస్తే మామూలుగా ఉండదని మహబూబ్నగర్ ఎంపీ.డీకె అరుణ అన్నారు పాకిస్తాన్. ఫై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై ఎంపీ. డీకే అరుణ. స్పందించారు ఆమె మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాది శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించే భారత ఆర్మీకి సెల్యూట్ అని అన్నారు ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచి పెట్టే.శక్తి భారత ఆర్మీకి ఉందన్నారు ఈ దాడితో పెహల్ గామ్ మృతుల ఆత్మలకు శాంతి కలిగినట్టు అయింది. అని అన్నారు.

# భారత సైన్యానికి సంఘీభావంగా రేపు సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ నేతల ర్యాలీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7**

హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ

# దేశ వ్యాప్తంగా 244 జిల్లాల్లో 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో మాక్ డ్రిల్

## 1971 పాకిస్తాన్తో యుద్ధం తరువాత తొలిసారిగా ఇండియాలో సివిల్ మాక్ డ్రిల్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7 పహాల్గావ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసిన భారత్.. దేశ వ్యాప్తంగా 244 జిల్లాల్లో 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో డిఫెన్స్ మాక్ డ్రిల్ చేపట్టింది. సరిగ్గా సాయంత్రం 4 గంటలకు సైరన్ల మోత మోగింది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు భద్రత బలగాలు అవగాహన కల్పిస్తున్నాయి. సమర్థవంతమైన పౌర సంసిద్ధతే లక్ష్యంగా ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది.

## మక్తల్ లో ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ దాడిని స్వాగతిస్తు సంబరాలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతం చేయాల్సిందే ఆపరేషన్ సింధూర్ విషయంలో ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలి భారత సైన్యానికి సెల్యూట్, జైహింద్ మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా బుధవారం తెల్లవారుజామున భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో పాటు పిఓకే లోని 9 ఉగ్ర స్థావరాలపై భారత వాయిసేన దళాలు దాడి చేసి ఉగ్రస్తావరాలను ధ్వంసం చేసి ఉగ్రమూకలను తుద ముట్టించడాన్ని స్వాగతిస్తున్నామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని అంతం చేయాల్సిందేనని, ఉగ్రవాద నిర్మూలనలో భారత ప్రభుత్వానికి వంద శాతం మద్దతు పలుకుతున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ పార్టీ కాంగ్రెస్ నాయకులు.. మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు జాతీయ జెండాను చేత పట్టుకొని ర్యాలీ తీశారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో భారత రక్షణ దళాలు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి, వాటిని అంతం చేయడాన్ని స్వాగతిస్తూ... బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు అనుకూలంగా జై జవాన్ జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అంతం చేసేంతవరకు దీన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మక్తల్ లో పోలీస్ జాగిలంతో. అకస్మిక తనిఖీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్.పోలీసు జోగిలంతో పలు ప్రదేశాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు డి.ఎస్.పి ఎం లింగయ్య తెలిపారు గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి అక్రమ రవాణా జరుగు కాకుండా మక్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు చేశామని ఆయన పేర్కొన్నారు ముఖ్యంగా కిరాణా షాపులో అనుమానంగా ఉన్న పంట పొలాల్లో పాన్ షాప్ లలో తనిఖీలు చేసినట్లు వివరించారు.

## మార్క్ డ్రిల్ ను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 07నివాస్ న్యూస్ ప్రతినిధి:-

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సైరన్ మొగ గాని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామం మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో మాకు డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు పోలీసు ఫైర్ మెడికల్ హైడ్రా వివిధ శాఖల సంయుక్త సహకారంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ మాక్ డ్రిల్ ను పరిశీలించారు

## తుల్జా భవాని పండుగ భూక్య రాధా రాజు నాయక్ ఇందిరమ్మ కాలనీలో పాల్గొన్న కార్పొరేటర్ రవి నాయక్ రాజు నాయక్ మోహన్




హనుమకొండ జిల్లా మే 7 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

గోర్ బంజారా లు జరుపుకునే పండగలలో ఒకటైన తుల్జా భవాని పండుగ ప్రతి గోర్ బంజారా కుటుంబంలో ప్రతి సంవత్సరం వైశాఖ జేష్ఠ మాసంలో జరుపుకుంటారు మొదటగా తుల్జా భవానిని పాలతో శుద్ధి చేసి సాయంత్రం సమయంలో ముక్కులు చెల్లించుకుంటారు మరియు రాత్రంతా జాగారం చేసి ఆటపాటలతో తుల్జా భవానిని కొలుస్తారు ఇందులో భాగంగా హన్మకొండలోని గుండ్ల సింగారం ఇంద్రమ్మ కాలనీలో భూక్య రాధా రాజు నాయక్ బిల్డర్ వారి ఇంటిలో ఈరోజు తుల్జా భవాని ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగకు బంధువులు స్నేహితులను ఆహ్వానించి భోజనాలు వడ్డిస్తారు ఈ పండగ మన పూర్వీకుల నుండి సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు గోరు బంజారా లు జరుపుకునే పండుగలలో అతి ముఖ్యమైన మైనదిగా భావిస్తారు తుల్జా భవాని దేవాలయము మరాఠీ అనే భవాని దేవతకు అంకితం చేయబడిన హిందూ దేవాలయం ఇది భారతదేశంలోని మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జాపూర్ లో ఉంది ఇది 51వ శక్తి పీఠాలలో ఒకటిగా పరిగణించబడుతుంది ఇది సోలాపూర్ నుండి 45 కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ ఆలయానికి 11వ శతాబ్దం మరాఠీలోని బుద్ధ రుద్ర దేవాలయ నిర్మించిన ఆలయ పూజారి హక్కులను క్రమంగా మరాఠీ అయినా ది తుల్జా భవాని దేవిని వివిధ ప్రాంతాలలో తులజా త్వరిత ఏడుగురు అక్క చెల్లెల అవతారం పేర్లు తుల్జా మేరమా మరేమ అంబ కమలక్క అమలక అశోదర బలంగా ఈ ఏడుగురి లో ఒక అవతారంలో దూలంగా అని పిలుస్తారు ఈ దైవ కార్యక్రమానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా పల్లవి రాజు నాయక్ రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి భూక్య సునీత మోహన్ నాయక్ భూక్య మౌనిక మురళి మానస రవి బోడ బాలమణి రాజేందర్ మాలోతు అరుణ రవీందర్ ఝాన్సీ యాకుబ్ భద్రమ్మ రజిత కిరణ్ లకావత్ రాజ్ కుమార్ తిరుపతి నాయక్ సుమన్ నాయక్ బిక్షపతి మరియు కాలనీవాసులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ లో గల పవర్ ప్రాజెక్టు ఫేస్ టు చిమ్నిలో పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి ముగ్గురు వ్యక్తులు మృతి....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:-మల్కారము డంపింగ్ యార్డ్ లో గల పవర్ ప్రాజెక్టు ఫేస్ టు చిమ్ని లో పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి అందులో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు ఆయన కార్మికులు సురేష్ సర్కార్ వయసు 21 మరియు ప్రకాష్ మండల్ వయసు 24 సంవత్సరాలు మరియు అమిత్రాయ్ వయసు 20 సంవత్సరాలు ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి కిందపడి గాయపడగా వెంటనే ముగ్గురిని ఈసీఎల్ లో గల శ్రీకర హాస్పటల్లో తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయినారు. వీరంతా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంనకు చెందినవారు.కావున మృతుని బంధువుల నుండి ఫిర్యాదు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.


## ప్రయాణికుల ప్రాణాలు తీస్తున్న చిరువ్యాపారస్తులు అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు.




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపల్ మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ పరిధిలో ఐకమ్ నుండి బండ్లగూడ మధ్యలో మెన్ రోడ్లో ఇరు పక్కల ఎలాంటి పర్మిషన్లు లేకుండా చిరు వ్యాపారులు చిన చిన్ని షెడ్లు వేసుకొని వ్యాపారం సాగిస్తున్న క్రమములో కొనడానికి వచ్చే వహణ దారులు వాహనాలను రోడ్ పైననే నిలపడం వలన పలుమార్లు ఆక్సిడెంట్లు జరిగాయి. అందువలన వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

-చలివేంద్రంలో మజ్జిగ పండ్ల పంపిణీ
-యువ న్యాయవాది ప్రత్తిపాటి మాధవ్






పటాన్‌చెరు: మే 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఇంద్రేశం ఆరతి నగర్ కాలనీయందు నిర్మాణ దశలో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ శిఖర నిర్మాణమునకు యువ న్యాయవాది ఆరతి నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి మాధవ్ ఒక లక్ష 11 వేల 999 రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు సింగారం రాం ప్రకాష్, సింగారం ఓంప్రకాష్ చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్,సభ్యులకు చెక్కును అందజేశారు. అనంతరం అడ్వకేట్ మాధవ్ ఏర్పాటు చేసిన చలివేంద్ర శిబిరంలో పాదచారులకు స్థానికులకు మజ్జిగ, పండ్ల పంపిణీ చేశారు.ఆధ్యాత్మికతను పెంపొందించే క్రమంలో మాధవ్ చేస్తున్న సేవలను న్యాయవాది ఓం ప్రకాష్ కొనియాడారు నిరంతరం ప్రజాసేవ కోసం పరితపించే మాధవ్ కు, కాలనీకి అండగా ఉంటామని ఆలయ నిర్మాణ విషయంలో సింగారం లా అసోసియేట్స్ సహకారం ఉంటుందని సింగారం బ్రదర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పట్నం ఉమాపతి ఆలయ కమిటీ సభ్యులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బొల్లోరు గూడెంలోని శ్రీ లలిత కామేశ్వరి ఆలయం నందు ఉన్న శ్రీ వాసవి మాత అమ్మవారి మూల విరాట్ కు, వేద పండితులు సాయి చైతన్య ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, వడి బియ్యం నింపుట,108 వత్తుల హారతి, అష్టోత్తర పూజలు భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యులు అందరూ కలిసి నిర్వహించు కున్నారు. పూజలు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు,అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ మండలఅధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూఆర్యవైశ్యులఆత్మగౌరవంకాపాడటానికి ఆత్మార్పణం చేసుకొని పరమేశ్వరు ని లో ఐక్యమై వాసవి మాతగా ఆర్యవైశ్యుల కు ఎల్లవేళలా ఆశీస్సులు అందిస్తూ ఉన్న తల్లి మా వాసవి కన్యకా పరమేశ్వరి మాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సభ్యులు చలవాదిరాజ్యలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షులు సంకా సర్వేశ్, దారా శంకర్, నాగమళ్ళ కోటి, ఆరంజ్ మెడికల్శ్రీనివాస్,మాలెరాజేష్ దారా నరసింహారావు, వనితవాసవిక్లబ్ అధ్యక్షురాలు సంకా రమ,దారమాధవి ,దీప్తి,తాటికొండ స్వప్న, మౌనిక, జూలూరి శమంతకమణి, వంకధారఇందిరా,గుబ్బదుర్గా, నాగ, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం లో వచ్చిన దరఖాస్తుల పై మేడ్చల్ జిల్లా కలెక్టరు గౌతమ్ జిల్లా సంక్షేమశాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,ఎంపిడిఓలతో కలిసి సమీక్షా సమావేశం.....






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే,07 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో వచ్చిన దరఖాస్తుల పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరేలా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలాల వారీగా ఎన్నెన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో పరిశీలించినవి ఎన్నని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో ఎలిజిబిలిటి ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని, ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులకు ఫోన్ చేసి తెప్పించుకొని బ్యాంకర్స్ లాగిన్ కి పంపాలని, పూర్తి అర్హత లేని దరఖాస్తులను పెండింగ్ లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టరు తెలిపారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు. అయితే ఇందులో మొదటి,రెండవ కేటగిరిలకు సిబిల్ స్కోర్ అవసరం లేదని, 3, 4 కేటగిరిలలోని ధరఖాస్తులకు మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు. ఒక మున్సిపాలిటివి వేరొక మున్సిపాలిటిలోకి, అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వెరొక వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాలిటికి, సంబంధిత వర్గాలకు ఆన్ లైన్ లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ లిస్టులను వెంటవెంటనే పంపాలని అధికారులకు సూచించారు. వచ్చినవి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా కలెక్టరు పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురాగా, అవసరమైన సలహాలను సూచనలను కలెక్టరు అధికారులకు సూచించారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారలదేనని కలెక్టరు స్పష్టం చేసారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పంశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు లబ్దిదారుల జాబితాను ఆన్ లైన్ లో తనకు పంపాలని కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, ఎల్డిఎం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, హౌజింగ్ఈడిరమణ మూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

అనంతపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై చేపట్టిన ధర్నా బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ ధర్నా కార్యక్రమానికి ఎర్రి స్వామి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్తుజ హాజరైనారు వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని అన్నారు మున్సిపల్ కార్మికులు మండుటెండలలో మూడు రోజులు పాటు వారి సమస్యల పైన ధర్నా కార్యక్రమం చేపట్టిన కూడా కనీసం కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి కమిషనర్ కార్మికుల మధ్య కు రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు అనంతపురం పట్టణ ప్రజలకు ఎవరూ చేయలేని సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులు దేశవ్యాప్తంగా ప్రజలను భయాందోళన గురిచేసిన మహమ్మారి కరోనా సైతం లెక్కచేయకుండా ప్రజలే దేవుళ్ళని విధులు నిర్వహించినటువంటి మున్సిపల్ కార్మికుల సమస్యలను గుర్తించకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణి కి నిదర్శనం అన్నారు ప్రజలు కడుతున్న పన్నుల రూపంలో కోట్లాది కోట్ల రూపాయలను దాచుకోవడం దోచుకోవడం తప్ప నగరపాలక సంస్థకు మరి ఏమి తెలియదని అన్నారు నగరపాలక సంస్థకు వచ్చిన కమిషనర్లు అందరూ కార్మికులకు అండగా ఉంటామని హామీలతోనే మభ్యపెడుతున్నారు

# ఆపరేషన్ సిందూర్ ఉమ్మడి మీడియా సమావేశంలో కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖల అధికారులు

**పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'**
**పాక్ భూభాగంలో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం**
**పక్కా నిఘా సమాచారంతో సైన్యం మెరుపుదాడులు**
**అజ్మల్ కసబ్‌తో పాటు డేవిడ్ హెడ్లీకి శిక్షణ ఇచ్చిన స్థావరాలు కూడా లక్ష్యంగా దాడులు**
**కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖల సంయుక్త ప్రకటన.**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ బలగాలు "ఆపరేషన్ సిందూర్" పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో తొమ్మిది ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. ఈ చర్య ఉగ్రవాదులకు, వారిని ప్రోత్సహిస్తున్నవారికి గట్టి హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు.

సోమవారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విక్రమ్ మిశ్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో భారత పర్యాటకులపై లష్కరే తోయిబాకు చెందిన పాకిస్థానీ ఉగ్రవాదులు జరిపిన క్రూరమైన దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాల్ జాతీయుడు సహా మొత్తం 26 మంది మరణించారని మిశ్రీ గుర్తుచేశారు.

ముంబై 26/11 దాడుల తర్వాత పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించిన ఉగ్రదాడి ఇదేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులను అతి సమీపం నుంచి వారి కుటుంబ సభ్యుల ముందే తలలపై కాల్చి అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఈ దాడి జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులను దెబ్బతీయడమే లక్ష్యంగా జరిగిందని తెలిపారు. గత ఏడాది 2.25 కోట్ల మంది పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శించారని, పర్యాటకాన్ని దెబ్బతీసి, ఆ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్ర ఇందులో ఉందని అన్నారు.


ఈ దాడికి "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" (టీఆర్‌ఎఫ్) అనే సంస్థ బాధ్యత తీసుకుందని, ఇది ఐక్యరాజ్యసమితి నిషేధించిన లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని మిశ్రీ తెలిపారు. టీఆర్‌ఎఫ్ గురించి, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలు చిన్నచిన్న గ్రూపుల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్న తీరుపై భారత్ ఇప్పటికే ఐరాసకు ఆధారాలు సమర్పించిందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడి ఘటనపై ఐరాస భద్రతా మండలి ఏప్రిల్ 25న విడుదల చేసిన ప్రకటనలో టీఆర్‌ఎఫ్ ప్రస్తావనను తొలగించేందుకు పాకిస్థాన్ ఒత్తిడి తెచ్చిందని ఆయన ఆరోపించారు. దాడి జరిగిన పక్షం రోజులు గడిచినా పాకిస్థాన్ తన భూభాగంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదని, పైగా ఆరోపణలను తిరస్కరిస్తూ వస్తోందని విమర్శించారు. భారత్‌పై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారంతో, వాటిని నిరోధించేందుకే ఈ దాడులు చేపట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడించిన సైనిక అధికారులు

కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, మే 6-7, 2025 అర్ధరాత్రి 1:05 నుంచి 1:30 గంటల మధ్య "ఆపరేషన్ సిందూర్" నిర్వహించినట్లు తెలిపారు. పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేకూర్చేందుకే ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. పాకిస్థాన్, పీఓజేకేలలో దశాబ్దాలుగా ఉగ్రవాద మౌలిక సదుపాయాలు నిర్మించుకున్నారని, వీటిలో రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, శిక్షణా ప్రాంతాలు, లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయని వివరించారు. పక్కా నిఘా సమాచారంతో, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తగా లక్ష్యాలను ఎంచుకున్నట్లు తెలిపారు.

ధ్వంసం చేసిన ఉగ్ర శిబిరాలు పీఓకేలో:

సవాయ్ నాలా ముజఫరాబాద్, ఎల్‌ఓసీకి 30 కి.మీ. దూరం, లష్కరే తోయిబా




శిక్షణా కేంద్రం. సోన్‌మార్గ్, గుల్మార్గ్, పహల్గామ్ దాడుల ఉగ్రవాదులకు ఇక్కడే శిక్షణ.

సయ్యద్నా బిలాల్ క్యాంప్: ముజఫరాబాద్, జైషే మహ్మద్ స్టేజింగ్ ఏరియా, ఆయుధాలు, పేలుడు పదార్థాల శిక్షణ.

గుల్పూర్ క్యాంప్ కోట్లి, ఎల్‌ఓసీకి 30 కి.మీ. దూరం, లష్కరే తోయిబా స్థావరం. పూంఛ్, తీర్థయాత్రికుల బస్సు దాడి ఘటనలకు ఇక్కడి నుంచే ప్రణాళిక.

బర్నాలా క్యాంప్: బింబర్, ఎల్‌ఓసీకి 9 కి.మీ. దూరం, ఆయుధాలు, ఐఈడీ, జంగిల్ సర్వైవల్ శిక్షణ.

అబ్బాస్ క్యాంప్ కోట్లి, ఎల్‌ఓసీకి 13 కి.మీ. దూరం, లష్కరే తోయిబా ఫ?దాయీన్ శిక్షణ, సామర్థ్యం 15 మంది ఉగ్రవాదులు.

పాకిస్థాన్‌లో సజ్జల్ క్యాంప్సియాల్‌కోట్, అంతర్జాతీయ సరిహద్దుకు 6 కి.మీ. దూరం. సాంబా కథువాలో పోలీసుల హత్యకు పాల్పడ్డ ఉగ్రవాదులకు ఇక్కడే శిక్షణ.

మెహమూనా జాయా క్యాంప్: సియాల్‌కోట్, అంతర్జాతీయ సరిహద్దుకు 18-20 కి.మీ. దూరం, హిజ్బుల్ ముజాహిదీన్ క్యాంప్. పఠాన్‌కోట్ వైమానిక స్థావరం దాడికి ఇక్కడే ప్రణాళిక.

మర్కజ్ తోయిబా: మురిద్కే, అంతర్జాతీయ సరిహద్దుకు 18-25 కి.మీ. దూరం. 2008 ముంబై దాడుల ఉగ్రవాదులకు, అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్‌లీలకు ఇక్కడే శిక్షణ.

మర్కజ్ సుభాన్ అల్లా: బహవల్‌పూర్, అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ. దూరం, జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, రిక్రూట్‌మెంట్, శిక్షణ కేంద్రం.

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ, ఈ దాడుల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయుధాలను ఉపయోగించామని, లక్ష్యంలోని నిర్దిష్ట భవనాలను మాత్రమే ధ్వంసం చేశామని, తద్వారా సాధారణ పౌరులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తపడ్డామని తెలిపారు.


ఎలాంటి సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు. భారత సాయుధ బలగాలు ఎంతో సంయమనం పాటించాయని, అయితే పాకిస్థాన్ వైపు నుంచి ఎలాంటి దుస్సాహస చర్యలు జరిగినా వాటిని తిప్పికొట్టేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

పహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో దోషులు, సూత్రధారులు, నిధులు సమకూర్చినవారు, ప్రాయోజకులను బాధ్యులను చేసి చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూడా నొక్కిచెప్పిందని, భారత్ చేపట్టిన ఈ తాజా చర్యలను ఆ కోణంలోనే చూడాలని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. ఈ చర్య ఆచితూచి తీసుకున్నదని, ఉద్రిక్తతలను పెంచేది కాదని, దామాషా ప్రకారం, బాధ్యతాయుతంగా వ్యవహరించామని ఆయన తెలిపారు.

# భారత సాయుధ దళల రాఫెల్ దాడి అంటే అట్లుంటది!


హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ప్రాంతాలపై భారత్ ఆర్మీ మెరుపుదాడులు చేసింది. అర్ధరాత్రి రాఫెల్ జెట్లతో విరుచుకుపడింది. భారత్ అత్యంత చాక చక్యంగా వ్యవహరించి.. కేవలం ఉగ్రస్థావరాలను టార్గెట్ గా చేసుకుని ఎటాక్ చేసింది. తాజాగా.. ఈ 'ఆపరేషన్ సిందూర్'పై విదేశాంగ శాఖ, రక్షణ శాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. సీమంతర ఉగ్రవాదంలో 350 మంది భారతీయులు మృతి చెందారు, 800కి గాయాలయ్యాయి. 600 సైనికులు మృతి చెందారు.. 1400 మంది సైనికులు గాయపడ్డారు. ఇకపై ఇలాంటివి ఉండ కుండా ఉండేందుకు ఆపరేషన్ సిందూర్ చేపట్టామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ది రెసిస్టెన్స్ ఫోర్స్ బాధ్యత తీసుకుంది. పాక్ ఉగ్ర సంస్థల కోసం టీఆర్ఎఫ్ పనిచేస్తుంది. టీఆర్ఎఫ్ ద్వారా ఎల్ఈటీ దాడులను భారత్ లో కొనసాగిస్తోందని అన్నారు. నిఘా వ్యవస్థల ద్వారా ఉగ్రదాడులకు పాల్పడిన వారిని గుర్తించాం. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోంది. భారత్ పై రానున్న రోజుల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఉగ్రసంస్థల మౌలిక వసతులను ధ్వంసం చేసేలా ఆపరేషన్ సిందూర్ జరిగిందని విక్రమ్ మిస్రీ అన్నారు. ఇండియన్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ అర్ధరాత్రి 1.05 నిమిషాలకు ప్రారంభమైంది. 1.30 నిమిషాలకు ముగిసిందని తెలిపారు. ఆ 25 నిమిషాల వ్యవధిలోనే తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందని చెప్పారు. ఈ ఆపరేషన్ లో పాక్ లోని టెర్రర్ ఇండక్షన్ లతో పాటు ట్రైనింగ్ సెంటర్లను ధ్వంసం చేశామని తెలిపారు. అఫ్జల్ కసబ్ కూడా ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నాడు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారంతో ఈ దాడులు చేశామని సోఫియా ఖురేషి చెప్పారు. వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ మాట్లాడుతూ.. "పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు, వారి కుటుం బాలకు



న్యాయం చేయడా నికి భారత సాయుధ దళా లు ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించాయి. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశారు. పౌర, మౌలిక సదుపాయా లకు నష్టం జరగకుండా, పౌరుల ప్రాణాలను కోల్పోకుండా ఉండటానికి ఈ ప్రదేశాలను ఎంపిక చేశాం.అన్నారు.

# అమరావతి లో అంగరంగ వైభవంగా ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలోఉదయం గణపతి పూజ తదనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం జరిపిన తర్వాత అమ్మవారిని విశేషాలంకరణ చేసి భక్తులకు దేవస్థాన అర్చక స్వామి ఈచర్ల బాలాజీ గారు దర్శన భాగ్యం కలిగించారు . ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి లక్ష మల్లెల పుష్పార్చన జరిపారు అనంతరం అమ్మవారి ఉయ్యాల సేవ తదుపరి మహామంత్ర పుష్పము జరిపారు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేశారు ప్రతి శుక్రవారం సంవత్సరం పాటు అమ్మవారికి గోత్రనామాలతో అర్చన కార్యక్రమానికిసహకరించిన వారందరికీ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ వారు కుటుంబ సమేతంగా భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు చేగు రాము సెక్రటరీ పసుమర్తి శివ సుబ్బారావు ట్రెజరర్ వంగేటి బాబు బచ్చు సాయి గౌరవ అధ్యక్షుడు పారేపల్లి రాధాకృష్ణ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల శ్రీనివాసరావు పులిపాటి పవన్ కుమార్ కొప్పురావూరి గణేష్ చేగు దొరబాబు కేశవ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచలో ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 వ ఆరాధన మహోత్సవాలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పరిధి విరాట్ నగర్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి పెద్దోజు నాగా చారి, ఆరిందల యశ్వంత్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామివారి మూల తంత్ర హోమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం, పల్లకి సేవ వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల ను తహసిల్దార్ జి. వివేక్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, దేవాలయం అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి, మోత్కూరి రవి, ఇంద్ర చారి, ప్రభాకరాచారి, తహసిల్దార్ జి వివేక్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, రూరల్ ఎస్సై సురేష్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ బుచ్చయ్య, బసవ పాత్ర తిరుపతి, మొగులూరు సీతారామ చారి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పులివండుగ మధు, సుంకర తిరుమలాచారి, కే. సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, రవి నాయక్, రాఘవాచారి, సాంబయ్య పాల్గొన్నారు.

# గిరిజన విద్యాశాఖలో ఏ.ఐ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్సీ) ఓరియెంటేషన్ తరగతులు

**గిరిజన సంక్షేమ శాఖలో కృత్రిమ మేథతో విద్యాబోధనకు నూతన ఒరవడికి శ్రీకారం**

నివాస్ న్యూస్ హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గిరిజన సంక్షేమ శాఖ సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో "విద్యారంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాల వినియోగం (ఎ ఐ) పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏప్రిల్ 28న ఆన్లైన్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఏ.శరత్, ఐఎఎస్ మరియు రాష్ట్ర గురుకులం కార్యదర్శి కె.సీతా లక్ష్మి, ఐ.ఏ.ఎస్ సంయుక్తంగా ప్రారంభించింది అందరికి హితమే.ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగే ఈ ఆన్లైన్ ఓరియెంటేషన్ తరగతులలో ప్రతిరోజూ 350 నుండి 400 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారు.మొత్తం 15 బ్యాచ్లో 5560 మంది ఉపాధ్యాయులకు ఆన్లైన్ ద్వారా ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఇందులో పొందిన పరిజ్ఞానాన్ని తరగతుల్లో ఉపయోగించి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మరింత మెరుగుపర్చాలని సెక్రటరీ లు ఆకాంక్షించారు. కృత్రిమ మేధస్సు (ఎ ఐ) ఆధారిత సాధనాలు, విద్యారంగంలో నూతన మార్పులకు వేదికవుతాయని అన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు తరగతుల్లో ఎ.ఐ టూల్స్ ఉపయోగించి బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, విద్యార్థుల పట్ల ప్రభావవంతమైన బోధన అభ్యాసాలను అభివృద్ధి చేసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓరియెంటేషన్ టీచర్స్ గైడ్ స్మార్టర్ క్లాస్ రూమ్. ఎ ఐ వినియోగం,పాఠ్య ప్రణాళిక ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని అధనపు సంచలకులు (టి డబ్ల్యు) ఏ. సర్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సమష్టి కృషితో గిరిజన విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని నిజంగా తరగతిలోకి తీసుకెళ్ళి,మన విద్యార్థుల భవిష్యత్తును కాంతిమంతంగా తీర్చిదిద్దాలని గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచలకులు డా.వి. సముజ్వల అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచలకులు (విద్యా), పి.ఈ.టి.సి ప్రిన్సిపల్, మాస్టర్ ట్రైనర్,ఉప కార్యదర్శులు, మరియు అకడమిక్ సెల్ విభాగం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహస్య వలసదారులను అక్రమ వలసలదారులను తరిమి కొట్టండి :మండల అధ్యక్షులు బిజెపి బలగం శ్రీధర్

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

నివాస్ చుంచు పల్లి న్యూస్



జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చుంచుపల్లి మండలంలో, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మయన్మార్ రహస్యంగా ముస్లిం అక్రమ వలసదారులను.. తక్షణమే గుర్తించి దేశం నుంచి వెలగొట్టాలని చుంచుపల్లి మండల అధ్యక్షులు బిజెపి నాయకుడు బలగం శ్రీధర్, చుంచుపల్లి పదాధికారి జైన్ కుమార్,నాయకులు వేరబోయిన నరసింహారావు, తుంపురు శివ, మద్దెల శ్రీనివాస్,భూపతి రమేష్,, మహంకాళి శంకర్,దీపక్,, యువన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని,,, మరియు మన భారత దళాలు నిన్న రాత్రి సింధూర్ అనే కార్యక్రమం సింధూర్ అంటే మన భారతీయ మహిళల బొట్టుని చేరినందుకు ప్రతీకారంగా సింధూరనే కార్యక్రమంలో,,,, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు పెట్టడం జరిగింది.. బిజెపి నాయకులు వారికి సంఘీభావంగా సూపర్ బజార్ సెంటర్లో బాణసంచా కాల్చి వారికి మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మరియు చుంచుపల్లి మండల అధ్యక్షులు నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత్- పాకిస్తాన్ ఆపరేషన్ సింధూర పట్ల ప్రజల అప్రమత్తం -కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 7:భారత్ ఎపాకిస్తాన్ మధ్య నడుస్తున్న ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో పొంచియున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు జిల్లాలోని చమురు సహజ వాయువుల నిక్షేపాలు వెలికి తీస్తున్న బేస్ కాంప్లెక్సుచమురు గ్యాస్ నిల్వలు,గ్యాస్ పైప్ లైన్లు భద్రతకై, పరిసర గ్రామాల ప్రజల భాగస్వామ్యంతో రక్షణ పరంగా మాక్ డ్రిల్ నిర్వహించి అప్రమత్తంగా వ్యవహరించాలని చమురు సంస్థల ప్రతి నిధులను భద్రతా పరమైన అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు చమురు సహజవాయువు నిక్షే పాలు వెలికి తీస్తున్న ఓఎన్జిసి వేదాంత, గెయిల్ పైప్ లైన్లు, భద్రత, రక్షణ చర్యలకు సంబంధించిన మాక్ డ్రిల్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు . ఈ సందర్భంగా చమురు సంస్థల ప్రతినిధులు తమ తమ బేస్ కాంప్లెక్స్ లు గ్యాస్ పైప్ లైన్ల వద్ద మాక్ డ్రిల్ సివిల్ మెరైన్ పోలీసులు విపత్తు నిర్వహణ బలగాలు సమీప గ్రామాల ప్రజలతో నిర్వ హించి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న చర్య లను సమీక్షించగా కంపె నీల ప్రతినిధులు మాట్లాడుతూ తాటిపాక, ఓడల రేవు, బోడసకుర్రు ఎస్ యానం తదితర బేస్ కాంప్లెక్స్ లలో సైబర్ సెక్యూరిటీ, ఐడి కార్డులు సీసీ కెమెరాలు నిఘాలో రాకపోకలు నిర్వహించడం జరుగుతుందని బేస్ కాంప్లెక్స్ ప్రాంతాలలో నో డ్రోన్ ఫ్లయింగ్ జోన్ల నిషేధిత ప్రాంతాలుగా ఆంక్షలు విధించడం జరిగిందన్నారు. ప్రతి కదలికను తెలుసుకునే విధంగా ఆన్లైన్ నెట్వర్క్ ని కూడా అమర్చడం జరిగిందన్నారు.కార్యకలాపాలకు సంబంధించి నియంత్రణ చర్యలు సమర్థవంతంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. పైపులైన్లు స్థితిగతు లపై తనిఖీ టీములు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తూ అప్రమత్తంగా వైమానిక దాడులు బాంబు బెదిరింపులు ఎదుర్కొనే దిశగా అత్యవసర సేవలను సిద్ధం చేయడానికి నిర్వహించే అభ్యాస వ్యాయామం మాక్ డ్రిల్ అన్నారు ప్రజలకు అవగాహన కల్పించడం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను అప్రమత్తం చేయాలని చమురు సహజ వాయువుల కార్యకలాపాలు, నిర్వహిస్తున్న బేస్ కాంప్లెక్స్ ల వద్ద తప్పని సరిగా ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రజలకు భద్రతా చర్యల పట్ల మాక్ డ్రిల్ క్రమం తప్పకుండా నిర్వహిస్తూ అప్రమత్తంగా చేయాలని సూచించారు.

# ఉగ్ర రాక్షసుడు ఆఫీస్ సాయి ద్ కుక్క చావు చచ్చాడు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

భారత్ లో నెత్తుటి ధారాలు పారించిన లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కుక్క చావు చచ్చాడు. భారత సైన్యం జరిపిన దాడుల్లో హాఫీజ్ సయీద్ హతమైనట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ గురిచూసి మరీ ఈ ఉగ్ర నేతను మట్టుబెట్టింది. భారత్ లో జరిగిన అనేక ఉగ్ర దాడుల్లో హాఫీజ్ సయీద్ హస్తం ఉంది. ఎందరో ముష్కరులను తయారు చేసి వారిని భారత్ పైకి ఉసిగొల్పే ఈ మృగం.. మరణించడం ఇండియన్ ఆర్మీ ఘన విజయం సాధించింది.

# ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం దాడి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

పహల్గాం బైసరన్‌లో 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు భారత సైన్యం బుద్ధి చెప్పింది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులతో విరుచుకుపడింది. ఈ మెరుపుదాడుల్లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ ఉన్నతాధికారుల ద్వారా తెలిసింది. జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైళ్లతో ఇండియన్ ఆర్మీ విరుచు కుపడింది. బహవల్‌పూర్ జైషే మహ్మద్, మురిద్కే లోని లష్కరే తోయిబా ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్యాంపుల్లో 25 నుంచి 30 మంది చొప్పున టెర్రరిస్టులు హతమై ఉంటారని తెలి పారు. మురిద్కే ప్రాంతం టెర్రర్ నర్సరీగా పేరుగాం చింది. ఎందుకంటే ఈ క్యాంపును 200 ఎకరాల్లో విస్తరించి, ఉగ్రవాద శిక్షణా కార్యకలాపాలను కొనసాగి స్తున్నారు. ఇది లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు మురిద్కే ఒక నర్వ్(నాడీ) సెంటర్‌గా పేరుగాంచింది. అయితే 80 నుంచి 90 మంది దాకా టెర్రరిస్టులు చనిపోయినట్లు తమకు సమాచారం ఉందని పేర్కొన్నారు. మసూద్ అజార్ ఉండే ప్రదేశాలే లక్ష్యంగా భారత ఆర్మీ మిస్సైల్ దాడులకు దిగింది. బహావల్‌పూర్‌లోని ఉగ్ర స్థావరంపై మొదటి దాడి చేసిన ఇండియా.. 30 మంది టెర్రరిస్టులను మట్టుబెట్టింది. లష్కరే తోయిబా ఉగ్రవాద స్థావరాలపైనా క్షిపణులతో దాడులకు దిగింది. భారత్ మిస్సైల్ దాడులతో పాకి స్తాన్ బెంబేలెత్తి పోయింది. 6 చోట్ల దాడి చేసి 24 క్షిపణులను భారత్ ప్రయోగించిందని పాక్ ఆరోపించింది. ఈ దాడుల్లో సుమారు 8 మంది పాకిస్తా న్ ప్రజలు మృతి చెందగా 33 మందికి గాయపడినట్లు పాక్ ఆర్మీ అధికారి తెలిపారు.

# ఉక్కునగరం శ్రీ విరాట్ విశ్వకర్మ పరమేశ్వరాలయము నందు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332 ఆరాధన ఉత్సవం



గాజువాక, నివాస్ న్యూస్ మే 7

వైశాఖ శుద్ధ దశమి రోజు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన ప్రబోధనాచార్యుడు నిర్వికల్ప జీవ సమాధి నిష్టాగరిష్ఠుడు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ వసంతోత్సవ ఆరాధన మహోత్సవం ఉక్కునగరం శ్రీ విరాట్ విశ్వకర్మ పరమేశ్వరాలయమందు భక్తుల సమక్షంలో స్టీల్ ప్లాంట్ విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. విశాఖ ఉక్కు కర్మాగార రక్షణార్థం శాస్త్రోత్సవంగా వేద పండితులుచే హోమం నిర్వహించడమైనది. ఈ ఆరాధన ఉత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గుర్తింపు యూనియన్ జనరల్ సెక్రెటరీ డి ఆదినారాయణ పాల్గొని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

# తెలంగాణ చత్తీస్ ఘడ్ సరిహద్దులో మరో భారీ ఎన్ కౌంటర్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

బీజాపూర్ జిల్లా, ఊసూర్ బ్లాక్ పరిధిలోని కర్రెగుట్ట కొండలలో కేంద్ర బలగాలు గత రెండు వారాలుగా విస్తృతంగా ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. ఆప రేషన్ కగార్'గా కొనసాగు తున్న ఈ ప్రత్యేక చర్యల్లో కేంద్ర బలగాలు, ముఖ్యంగా యూనిట్లు, ఛత్తీస్ గఢ్–తెలంగాణ సరిహద్దు లోని గుట్టల మధ్యలోతైన అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేస్తున్నారు. ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ఉన్న నక్సలైట్ నేతలు, ముఖ్యంగా హిడ్మా వంటి అగ్రశ్రేణి మావోయి స్టులను పట్టుకోవడం. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టుల ఉనికి ఉందన్న బలమైన సమాచారం మేరకు ముందుచూపుతో ఆపరేషన్ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం కర్రెగుట్టల్లో జరిగిన ఎన్ కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఘటనా స్థలంలో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాయి. సిఆర్పిఎఫ్ ఐజీ రాకేష్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పీ ఎన్కౌంట ర్‌ను అధికారికంగా ధృవీకరించారు. ఇక ఓ మహిళా మావోయిస్టు మృతి చెందిన ఘటనలో అధికారులు 303 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా బలగాలు కర్రెగుట్టల గుట్టలపై ఆధిపత్యాన్ని సాధించాయి. ధోబే కొండలు, నీలం సరాయి ప్రాంతాల్లో ఫార్వర్డ్ బేస్ క్యాంపులు ఏర్పాటు చేయ గా, అలుబాక శివారులో మరో క్యాంపును ఏర్పాటు చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో డ్రోన్లు, సిగ్నలింగ్ టవర్లు ద్వారా మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. K9, K3 డాగ్ స్క్వాడ్ బృందాలు భూగర్భ బంకర్ల వేట కొనసాగిస్తున్నాయి. వందలసంఖ్యలో మావో యిస్టులు ఈ ప్రాంతాల్లో బంకర్లు నిర్మించినట్లుగా సమాచారంఅందడంతో, భద్రతా బలగాలు ప్రతి ఇంచు ఇంచుగా గాలిస్తు న్నారు. మందుపాతరలు,ఐఈ డి బాంబులపై ప్రత్యేక నిఘా పెట్టి, ముందస్తు అపాయాన్ని నివారించేం దుకు జాగ్రత్తలు తీసుకుం టున్నారు.

# లంచం తీసుకోవడం ఎందుకు ఏడవడం ఎందుకు



ములుగు జిల్లా నివాస్ న్యూస్ మే 7

ఫిర్యాదిధారుని వైద్య సెలవులకు సంబంధించిన జీతం బిల్లులను సిద్ధం చేయడానికి వాటిని ములుగు జిల్లా ఖజానా కార్యాలయానికి సమర్పించడానికి" అధికారిక అనుకూలతను చూపించేందుకు అతని నుండి రూ.25,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడ్డ ములుగు జిల్లా ప్రజా పరిషత్తు యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారి వారి కార్యాలయం లో పనిచేస్తున్న సూపరింటెండెంట్ – జి. సుధాకర్ జూనియర్ అసిస్టెంట్ ఎస్. సౌమ్య ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి".

# సరిహద్దులో అలెర్ట్ కేంద్రం కీలక నిర్ణయ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

భారత్ – పాక్ సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత సరిహద్దు గ్రామాల్లోని ప్రజల భద్రత దృష్ట్యా వారిని అక్కడి నుంచి ఖాళీ చేయిస్తోంది. పూంచ్ సెక్టారులో సామాన్య ప్రజలను టార్గెట్ చేసుకొని పాక్ సైన్యం దాడి చేయడంతో భారత్ అప్రమత్తమైంది. పూంచ్, యూరి, రాజోలి ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై కేంద్రం ప్రెస్‌మీట్‌లో ఉన్న ఈ ఇద్దరు మహిళలు మామూలోళ్లు కాదు వాళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తే

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7



ఆపరేషన్ సింధు సింధుర్ పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసింది. ఉగ్రవాదులు, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చేవారిని, ఆ కేంద్రాలను టార్గెట్ చేసింది. ఈ దాడుల్లో సుమారు 100 మంది వరకు చనిపోయి ఉంటారని భారత్ అంచనా వేస్తోంది. కానీ పాకిస్తాన్ మాత్రం కేవలం ఎనిమిది మంది మాత్రమే చనిపోయినట్టు తెలిపింది. అయితే, 'ఆపరేషన్ సిందూర్'కి సంబంధించి కేంద్రం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ దాడి ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? అక్కడే ఎందుకు జరిగిందనే అంశాలకు సంబంధించి విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ మాట్లాడారు. ఇదే ప్రెస్ మీట్ కి ఇద్దరు మహిళలు ఒకరు ఆర్మీ, ఒకరు ఎయిర్ ఫోర్స్ యూనిఫాంలో అటెండ్ అయ్యారు. వారిద్దరూ ఎవరనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. వారిలో ఒకరు కల్నల్ సోఫియా ఖురేషి, ఇంకొకరు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.

కల్నల్ సోఫియా ఖురేషి గురించి

కల్నల్ సోఫియా కురేషిది గుజరాత్. ఆమె తాత భారత సైన్యంలో సేవలందించారు, తండ్రి కూడా కొన్ని సంవత్సరాల పాటు సైన్యంలో పనిచేశారు. ఈ నేపథ్యంలో.. సోఫియాకు చిన్న వయస్సు నుండే సైన్యం అంటే అనుబంధం ఏర్పడింది. 1999లో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ ద్వారా సైన్యంలోకి అడుగుపెట్టారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా తీవ్రవాద వ్యతిరేక ప్రాంతాలలో సిగ్నల్ రెజిమెంట్‌లలో సేవలు అందించారు. సోఫియా ఖురేషి సాధారణ అధికారి కాదు. ఆమె భారత సైన్యంలో సిగ్నల్స్ కార్ప్స్‌లో కల్నల్ ర్యాంక్ లో ఉన్నారు. 2016 మార్చిలో, ఆమె "ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18cలో సైన్య బృందాన్ని నడిపిన మొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం, భారతదేశం ఆతిథ్యం ఇచ్చిన అతిపెద్ద విదేశీ సైనిక విన్యాసంగా పరిగణించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆసియాన్ సభ్య దేశాలతో పాటు భారతదేశం, జపాన్, చైనా, రష్యా, యునైటెడ్ స్టేట్స్, కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో 18 బృందాలు పాల్గొన్నాయి, వీటిలో సోఫియా ఖురేషి ఒక్కరే మహిళా అధికారిగా బృందాన్ని నడిపారు.

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ గురించి

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేస్తున్నారు. యుద్ధ హెలికాప్టర్లు నడపడంలో ఎక్స్ పర్ట్. 2500 గంటలకు పైగా యుద్ధ విమానం నడిపిన అనుభవం ఉంది. ఎత్తయిన పర్వతాలు, అలాగే సముద్ర తీరాలు లాంటి భిన్న వాతావరణాల్లో కూడా ఆమె సమర్థంగా యుద్ధ హెలికాప్టర్లను నడపగలరు. చాలా రెస్క్యూ మిషన్స్ కు ఆమె నేతృత్వం వహించారు. కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ లో అత్యవసర పరిస్థితులు, వరదలు వంటివి వచ్చినప్పుడు ఆమె సహాయక చర్యల్లో పాల్గొన్నారు.


ఆరో తరగతి నుంచి తనకు పైలెట్ అవ్వాలని ఆశ ఉండేదని ఒక సందర్భంలో వ్యోమికా చెప్పారు. అది వయసుతో పాటు పెరుగుతూ వచ్చింది. ఇంజినీరింగ్ చదివేటప్పుడే పైలెట్ అవ్వడానికి కావాల్సిన ప్రిపరేషన్ అంతా చేసుకున్నారు. ఇంజినీరింగ్ అయ్యాక సైన్యంలో చేరారు. యుద్ధ హెలికాప్టర్ నడపడం అంటే సామాన్యమైన విషయం కాదు. కొన్ని కొన్ని సార్లు సెకన్లలో నిర్ణయాలు తీసుకోవాలి. ప్రకృతి నుంచి పొంచి ఉండే ప్రమాదాలను దాటుకుంటూ వెళ్లాలి. అయినా కూడా తను ఎక్కడా వెరవకుండా సేవలు అందిస్తున్నారు.

## యావత్ భారతదేశం మరియు దేశభక్తి కలిగిన ప్రతి ఒక్క భారతీయుడు (ఇందులో పాకిస్తాన్ ప్రేమికులైన కాంగ్రెస్ పార్టీ వారికి మినహాయింపు) నేడు భారత సైన్యం చేస్తున్న ఆపరేషన్ సింధూర్ ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తారు, స్వాగతిస్తారు.

## చక్కటి పేరు సింధూర్. అవును ఇది హిందువులకు పవిత్రమైనది. ముఖ్యంగా హిందూ మహిళలు సింధూరం తమ భర్తల సౌభాగ్యం కోసం పెట్టుకునే బొట్టు.


ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

అటువంటి సింధూర తిలకం దూరం చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ ఉగ్రవాదుల పైన సింధూరం పేరుతో దాడులు చేసి, వారి రక్తతర్పనంతో మరల మన దేశానికి సింధూర తిలకం దిద్దడానికి కృషి చేస్తున్న మన సైనికులకు వందనం, అభివందనం. మనహైందవ మహిళలు కోల్పోయిన సింధూర తిలకం గుర్తుగా, ఆపరేషన్ సింధూర్ అనే పేరు పెట్టి, ఇస్లామిక్ ఉగ్రవాదులను, పాకిస్తాన్లో చొరబడి మరి చంపటం, వారి భర్తల ఆత్మకి శాంతి చేకూరుతుంది. వారు కోల్పోయిన సింధూరం కి గౌరవం లభిస్తుంది. ఆపరేషన్ సింధూర్ సంపూర్ణ విజయం సాధించాలని, అమరులైన హిందూ యాత్రికులకు శాంతి లభించాలని, వారి కుటుంబాలకి స్వాంతన చేకూరాలని ఆశిస్తూ సైనిక చర్యకు మద్దతు, అండగా ఉంటామని ప్రకటిస్తున్నాము.




# 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఎయిర్‌స్పేస్ ఖాళీ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7 గత నెల పెహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యకు పూనుకుంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులకు దిగింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ విరుచుకుపడింది. భారత్ మెరుపు దాడులతో పాక్ ఎయిర్‌స్పేస్ ఖాళీ అయ్యింది. ఈ దాడులతో అన్ని దేశాలకు చెందిన ఎయిర్‌లైన్స్ పాక్ గగనతలాన్ని పక్కన పెట్టాయి. ఎయిర్ స్ట్రైక్స్ జరగొచ్చనే భయంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగిస్తున్నాయి. అదే సమయంలో భారత్ ఎయిర్‌స్పేస్ బిజీగా కనిపించడం గమనార్హం. ఇందుకు సంబంధించిన పిక్టోరియల్ ఫొటోను ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ విడుదల చేసింది.




# భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి అమ్మవారి జన్మదిన వేడుకలు... మంచికల్లు గ్రామంలో నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు...



రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి రెంటచింతల : (మే 7) మండల కేంద్రమైన రెంటచింతలలో వేంచేసిన ఆర్యవైశ్యు ఇలవేల్పు, జగజ్జనని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 4642 వ జన్మదిన వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రేష్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 5 గం. సుప్రబాత సేవ, 5.30 గం. అమ్మవారి దేవస్థానం నందు లలిత విష్ణుసహస్రనామ పారాయణము, 6 గం. పతాక ఆవిష్కరణ, 10 గం. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, 102 మంది మహిళలు భక్తిశ్రద్దలతో కుంకుమ పూజలో పాల్గొన్నారు. దేవస్థానంలో మధ్యాహ్నం 12.30 గం.

నిర్వహించిన అమ్మవారి లడ్డు వేలంపాటలో వల్చూరి లక్ష్మీపతి రూ.9,116 దక్కించుకున్నారు. మధ్యాహ్నం గం.1 తీర్థప్రసాదం, 1.30 గం. భక్తులకు అన్నదానం చేపట్టారు. సాయంత్రం 6 గం. నుంచి సోమిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో కోలాట భజనబృందం సభ్యులు మేళతాలాలతో అమ్మవారి పతాకాలను చేబూని కీర్తనలను ఆలపిస్తూ రెంటచింతల గ్రామపురవీధులలో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో దేవస్థానంను సందర్శించి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి దీవెనలు పొందారు. దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంచికల్లు గ్రామంలో ఉదయం 6 గం. నుంచి నగరసంకీర్తన నిర్వహించి, ఆలయంలో కుంకుమపూజ, ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించి మధ్యానం 12.30 గం. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాసరావు ,జనార్దన్ రావు, బొడ్డు రామారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రేసులో సుఖవాసి శ్రీనివాసరావు

### పార్టీకి అంకితభావంతో పనిచేసిన నేతకు కీలక బాధ్యత అప్పగించే యోచనలో టిడిపి అధిష్టానం

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 7



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల కమిటీల పునర్నియామక ప్రక్రియ ఊపందుకుంది. ఇందులో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని టిడిపి అధిష్టానం ఎవరికి కట్టబెడుతుందనే ఉత్కంఠ గుంటూరు జిల్లా రాజకీయాల్లో కొనసాగుతోంది. ఈ పదవిపై పలువురు ఆసక్తి చూపుతున్నప్పటికీ, పార్టీ నిబద్ధతకు నిలువెత్తు ప్రతీకగా నిలిచిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు పేరు చైర్మన్ పదవి రేసులో ప్రముఖంగా వినిపిస్తుంది.

సంక్షోభ సమయంలో పార్టీకి అండగా

సుఖవాసి శ్రీనివాసరావు పేరు వినిపించడం వెనుక ఆయన పార్టీ కోసం చేసిన త్యాగాలు, సేవలు ప్రధాన కారణం. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో టీడీపీకి ఎదురైన ఒడిదుడుకులు, నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొని సుఖవాసి పూర్తిస్థాయిలో పార్టీ పక్షాన నిలిచారు. కార్యకర్తలకు ధైర్యాన్ని ఇవ్వటమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను సాధించడంలో ముందుండి నాయకత్వం వహించారు. ముఖ్యంగా, నియోజకవర్గాల స్థాయిలో అబ్జర్వర్ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు.

రాజకీయాలలో కోడెల శివప్రసాద్ శిష్యునిగా

మాజీ స్పీకర్ దివంగత కోడెల శివప్రసాద్‌కు ముఖ్య అనుచరుడిగా సుఖవాసి గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఈ నేపథ్యంతో, ఆయనకు చైర్మన్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ పార్టీ అంతర్గతంగానే కాకుండా , కార్యకర్తల్లోనూ గట్టిగా వినిపిస్తోంది.

అధిష్టానం వైపు నుండి గ్రీన్ సిగ్నల్ !

గుంటూరు జిల్లాకు చెందిన పలువురు కీలక నేతలు ఇప్పటికే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల దృష్టికి సుఖవాసి శ్రీనివాసరావు పేరును తీసుకెళ్లినట్లు సమాచారం. ఆయన పార్టీ కోసం చేసిన సేవలు, సమస్యల పరిష్కారంలో వ్యవహరించిన తీరు పట్ల అధిష్టానం సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అత్యంత కీలకంగా భావిస్తున్న ఈ పదవిని ఇస్తే పార్టీ కోసం నిబద్ధతగా పనిచేసేవారికి అధిష్టానం పెద్దపీట వేస్తుందన్న నమ్మకం క్రింది స్థాయి పార్టీ వర్గాల్లో కలిగించినట్లు అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పార్టీకి కష్టకాలంలో ట్రబుల్ షూటర్ సుఖవాసి


ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో సుఖవాసి ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తిన సందర్భాల్లో ఆయన చాకచక్యంగా వ్యవహరించి, సమస్యలను పరిష్కరించగలిగారు. ఈ నేపథ్యంతో అధిష్టానం ఆయనను 'ట్రబుల్ షూటర్'గా పరిగణిస్తుంది. పార్టీలో అంతర్గతంగా నేతల మధ్య అభిప్రాయ వేదాలు తలెత్తిన సందర్భంలో కూడా వారి మధ్య పొరపొచ్చాలు తొలగించడంలో సుఖవాసి కీలక పాత్ర పోషించారన్న గుర్తింపు ఉంది.

మరో వారం రోజులలో తుది నిర్ణయం?

పార్టీ వర్గాల సమాచారం మేరకు ఈ వారంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. ఇప్పటికే జిల్లా నేతల అభిప్రాయాలు అధిష్టానం సేకరించినట్లు తెలుస్తోంది.. వీరిలో ఎక్కువమంది సుఖవాసి శ్రీనివాస్ పేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి సూచించినట్లు తెలిసింది. ప్రస్తుత రాజకీయపరిణామాలు చూస్తే, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి సుఖవాసి శ్రీనివాస్ కు ఖాయమన్న భావన పార్టీ వర్గాల్లో బలంగా నెలకొన్నది.

# హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ సామాన్యులపైకి రాకపోతే చాలు !

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7



హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ అయింది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించనున్నారు. మిగతా స్టేషన్లతో సంబంధం లేకుండా హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేసి ఆక్రమణలకు పాల్పడేవారిపై హైడ్రా పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. ఏసీపీ, ఆరుగురు ఇన్ స్పెక్టర్లు, 12 మంది ఎస్సైలు, 30 మంది కానిస్టేబుళ్లను సిబ్బందిగా నియమించారు. హైడ్రాకు సుమారు 70కిపైగా వాహనాలు కేటాయించారు. 40కిపైగా స్కార్పియోలు, 20 డీసీఎంలు, ద్విచక్రవాహనాలు, టిప్పర్లను హైడ్రా కొనుగోలు చేసింది. వాటన్నింటిని గురువారం సీఎం సమక్షంలో హైడ్రా పోలీస్‌స్టేషన్‌కు అప్పగించనున్నారు. పోలీస్ కానిస్టేబుళ్ల పరీక్షల్లో స్వల్ప మార్కులతో ఉద్యోగం కోల్పోయిన 150 మందిని డీఆర్ ఎఫ్ లోకి హైడ్రా తీసుకుంది. భూకబ్జాలు, ఆక్రమణలకు పాల్పడుతున్న వారితో పాటు చెరువుల్లో మట్టిపోసి కబ్జాచేయడం, నాలాలు ఆక్రమించడం సహా తప్పుడు పత్రాలతో భూమి ఆక్రమించుకోవడం, రహదారులకి అడ్డంగా నిర్మాణాలు చేపట్టడం వంటి వాటిని కూల్చేస్తామని హైడ్రామా చెబుతోంది.

హైడ్రా వ్యవహారం సామాన్యుల్లో గుబులు రేపుతోంది. బడాబాబులపై ఏదైనా చేస్తే వారు న్యాయపోరాటమో.. మరొకటో చేస్తారు కానీ సామాన్యులు ఏం చేయలేరు. అందుకే హైడ్రా అంటే వారు భయపడుతున్నారు. కనీస సమాచారం లేకుండా.. కూల్చివేతలకు హైడ్రా వెళ్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే రియల్ ఎస్టేట్ హైడ్రా వల్లనే పడిపోయిందన్న ఆందోళన ఉంది. ఇక పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటయితే.. ఎలా ఉంటుందోనన్న ఆందోళన ఎక్కువగా కనిపిస్తోంది.

# జూన్ నెలాఖరులో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు మంత్రి పొంగులేటి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7




జూలై చివర్లో సర్పంచ్ ఎలక్షన్స్ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి పొంగులేటి వెల్లడి నేతలంతా కలిసి పని చేయాలి కూసుమంచి జూన్ చివర్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, జులై చివర్లో సర్పంచ్ ఎలక్షన్స్ ఉంటాయని చెప్పారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో పార్టీ ముఖ్య నాయకులతో మంత్రి అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నాయకులందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సాయం చేస్తానని, ఈ నెలనుంచే పార్టీలకతీతంగా సొంతంగా సాయం అందజేస్తామని చెప్పారు. పేదరికంలో ఉన్న స్కూల్, కాలేజీ విద్యార్థులకు ఆర్థిక సాయం చేసేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నెలా 3 రోజుల పాటు 1, 10, 20 వ తేదీల్లో ఈ సాయాన్ని అందిస్తామన్నారు. నిరుపేదలైన వారు ఆసుపత్రిలో ఉంటే వారికి ఆర్థిక సాయం, సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

అప్పు ఉందని చెబితే రాష్ట్రాన్ని చిన్నబుచ్చినట్టా?

సీఎం రేవంత్‌రెడ్డి అనని మాటలను కొందరు అన్నట్లుగా వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని పొంగులేటి మండిపడ్డారు. ఉద్యోగ సంఘాలను, ఆర్టీసీ ఉద్యోగులను బీఆర్ఎస్ లీడర్లు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8.19 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. అప్పు ఉందని చెబితే రాష్ట్రాన్ని చిన్న బుచ్చినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రూ. 1.20 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలిపోతే చెప్పకుండా ఎలా ఉంటామని అడిగారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు తారాజువ్వల్లా ఎగిరి కిందపడిపోతాయని అన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు.. 16 నెలల్లోనే తాము చేసి చూపించామని చెప్పారు. పీసీసీ పరిశీలకుడు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు నరేశ్‌రెడ్డి, చావా శివరామకృష్ణయ్య, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి పాల్గొన్నారు.

# ఎపి ఐసెట్‌కు 90.83 శాతం హాజరు

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఎ, ఎంసిఎ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించిన సంయుక్త ప్రవేశ పరీక్ష ఎపి ఐసెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది. బుధవారం రెండు సెషన్లుగా జరిగిన ఈ పరీక్షకు 37572 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా 34131 మంది హాజరయ్యారు. ఉదయం సెషన్ పరీక్షకు 90.15 శాతం మంది, మధ్యాహ్నం సెషన్‌కు 91.52 శాతం మంది హాజరయ్యారు. మన రాష్ట్రంతో పాటు, హైద్రాబాద్ కేంద్రంతో కలుపుకొని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఎం శశి తెలిపారు.

# పాకిస్తాన్‌పై సింధూరం ఘనవిజయం ! తెలంగాణలో ధర్మపూరిత రాజకీయ శక్తికి శ్రీకారం!"

### (ధర్మయుగానికి మోదీలా మార్గదర్శకుడయ్యే నూతన వేదిక కోసం ప్రజల ఎదురు చూపు)

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7




తెలంగాణ రాజకీయ గడ్డను ఆత్మశుద్ధితో ఉలికిపాటుకు గురిచేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాజ మార్పు కోసం మేధావుల సమాఖ్య సరికొత్త రాజకీయ వేదిక ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న నిరాశ, నైరాశ్యపు వాతావరణాన్ని ఛేదిస్తూ ధర్మం, సమానత్వం, నైతికతలతో నిండిన ఒక కొత్త శక్తి అవతరించబోతోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ధర్మపథంలో సాగించిన రాజకీయ పోరాటం, పాకిస్తాన్‌పై సింధుపై సాధించిన ఘనవిజయం, అంతర్జాతీయంగా భారతదేశాన్ని గౌరవనీయ స్థానానికి చేర్చిన విధానం ఇవన్నీ తెలంగాణ ప్రజల మేధో ప్రపంచంలో ఆదర్శంగా నిలిచాయి. ఇప్పుడు అదే మాదిరిగా, నిజాయితీ, సమతుల్యత, సామాజిక చైతన్యాన్ని ఆవిష్కరించేలా రాష్ట్రంలో ఓ ధర్మయుద్ధానికి శంఖనాదం కాబోతుంది. చుంచు కుమార్ - అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు - ముందుగానే ఈ మార్పును ఊహించి ప్రజల ఆకాంక్షలకు నిదర్శనంగా స్పష్టంగా తెలిపారు

"ఇది కేవలం నాయకత్వ మార్పు కాదు - విధాన మార్పు కావాలి!

ఇది కులాల పేరుతో కాదు - సమాన హక్కుల ఆధారంగా పుట్టిన వేదిక కావాలి."

ఈ వేదికలో కులమతాలకు స్థానం ఉండదు. బీసీ వర్గాల ఏకతానానికి నిలయంగా, విద్యార్థుల స్ఫూర్తికి పునాదిగా, మేధావుల మార్గదర్శకత్వానికి ఆధారంగా ఉంటుంది. ఇది పార్టీల రాజకీయం కాదు - ప్రజల గుండెల్లోంచి పుట్టిన ధర్మపథ రాజకీయ ఉద్యమం. "ప్రజల పాలన -ప్రజల చేతుల్లోనే ఉండాలి" అన్న నినాదంతో, ఈ వేదిక ప్రభుత్వాధికారుల నియామావళిని ప్రజల కోర్టులో ఉంచే దిశగా ముందుకెళ్తోంది. అది మోదీకి సాధ్యమైతే - మనకెందుకు కాదు

ఈ సరికొత్త వేదిక తెలంగాణలో:


కులాల ముసుగులో చేసిన రాజకీయ మోసాలకు తాళం వేస్తుంది పేదల ఆకాంక్షలకు శబ్దమవుతుంది

న్యాయానికి ఆధారంగా ఏర్పడిన ధర్మశక్తిగా నిలుస్తుంది

ఇది కేవలం ఒక పార్టీ ఆవిర్భావం కాదు - ఇది ప్రజల ఆకాంక్షలకు స్పందన. ధర్మాన్ని ఆధారంగా చేసుకొని, నాయకత్వాన్ని బాధ్యతగా భావిస్తూ, పాలనను సేవగా చూడటానికి సిద్ధంగా ఉన్న నూతన శక్తికి ఇది పునాది. "న్యాయం మారు నీతిగ మారును గాని అన్యాయం ఎంతకాలమైనా నిలబడదు ఈ మంత్రాన్ని నమ్ముకుంటూ, తెలంగాణలో కొత్త ధర్మయుగానికి ప్రారంభ ఘట్టంగా ఈ ఉద్యమం నిలవనుంది.

# ఆపరేషన్ సింధుర్ 9 ఉగ్రవాద స్థావరాలు నాశనం వీటి పూర్తి వివరాలు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7




పహల్గామ్ దాడి జరిగిన సరిగ్గా 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. నేడు తెల్లవారు జామున 1:44 గంటల ప్రాంతంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌లో పేరుతో పాకిస్తాన్, ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. బహావల్‌పూర్‌లోని మసూద్ అజార్ రహస్య స్థావరం సహా తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం బాంబు దాడి చేసింది. ఈ క్షిపణి దాడిలో ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐ ఎస్ ఐ) మద్దతు ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయని సమాచారం. ఈ ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్) లాంచ్ ప్యాడ్‌లు ప్రస్తుతం పాక్ సైనిక స్థావరాలకు సమీపంలో నడుస్తున్నాయి. భారతదేశంకు వ్యతిరేకంగా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నడుపుతున్న 9 స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వర్గాలు నిర్ధారించాయి. ఈ 9 ఉగ్రవాద స్థావరాల గురించి పూర్తిగా తెలుసుకుందాం..

భారత్ ధ్వంసం చేసిన 9 ఉగ్రవాద స్థావరాలు ఇవే!

మర్కజ్ సుభాన్ అల్లా బహవల్పూర్ మర్కజ్ తైబా, మురిడ్కే సర్జల్/తెహ్రా కలాన్ మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్ మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా మర్కజ్ అబ్బాస్, కోట్లి మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి ముజఫరాబాద్‌లోని షావాయి నల్లా క్యాంపు

మర్కజ్ సయ్యద్నా బిలాల్

1. మర్కజ్ సుభాన్ అల్లా, బహవల్పూర్: ఈ ఉగ్రవాద స్థావరం 2015 నుండి చురుకుగా ఉంది. ఇది జైష్-ఎ-మహ్మద్ ప్రధాన కార్యాలయం అని కూడా చెబుతారు. ఈ రహస్య స్థావరం 2019 పుల్వామా దాడితో సహా జెఎం ఉగ్రవాద ప్రణాళికలతో ముడిపడి ఉంది. జెఎం చీఫ్ మౌలానా మసూద్ అజార్, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమ్మర్, మసూద్ అజార్ కుటుంబ సభ్యులు మర్కజ్‌లో నివసించారు. ఇక్కడి నుండే మసూద్ అజార్ భారత్‌పై వ్యతిరేకంగా ప్రచారాలు చేస్తూ, యువత ఇస్లామిక్ జిహాద్‌లో చేరాలని విజ్ఞప్తి చేస్తూ అనేక ప్రసంగాలు చేసేవాడు. మర్కజ్ సుభాన్ అల్లాహ్ వద్ద తన కార్యకర్తలకు జెఇఎం క్రమం తప్పకుండా ఆయుధాలు, శారీరక, మతపరమైన శిక్షణను అందించింది.

2. మర్కజ్ తైబా, మురిడ్కే: 2000లో స్థాపించబడిన మర్కజ్ తైబా, పాకిస్తాన్‌లోని పంజాబ్‌లోని నంగల్ సహదాన్ మురిడ్కేలో ఉన్న 'అల్మా మేటర్', ఎల్ఇటి అతిపెద్ద శిక్షణా కేంద్రం. దీనిలో ఆయుధాలు, శారీరక శిక్షణా సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 మంది విద్యార్థులు ఈ మర్కజ్‌లో చేరుతారని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం లష్కర్ కోసం ఉగ్రవాద సంస్థలను సిద్ధం చేస్తుంది. మర్కజ్ తైబా కాంప్లెక్స్ లోపల మసీదు, అతిథి గృహం నిర్మాణానికి ఒసామా బిన్ లాడెన్ రూ. 10 మిలియన్లు ఆర్థిక సహాయం చేశాడు.

3. సర్జల్/తెహ్రా కలాన్: పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో నరోవాల్ జిల్లాలోని షకర్‌గఢ్ తహసీల్‌లో ఉన్న ఈ స్థావరం, జమ్మూ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదుల చొరబాటుకు జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ప్రధాన ప్రయోగ కేంద్రం. జెఎం ఉగ్రవాదులు మహ్మద్ అద్నాన్ అలీ అలియాస్ డాక్టర్, కాషిఫ్ జాన్ ఆ ప్రదేశాన్ని క్రమం తప్పకుండా సందర్శించేవారు.

4. మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్: హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్ ఎం) మహ్మూనా జోయా ఉగ్రవాద స్థావరం భుట్టా కోట్లి ప్రభుత్వ కేంద్రంలో ఉంది. దీనిని హిజ్బుల్ ముజాహిదీన్ క్యాడర్లను జమ్మూ ప్రాంతంలోకి చొరబడటానికి ఉపయోగిస్తారు.

5. మర్కజ్ అహ్లే హదీత్ బర్నాలా: బర్నాలా నగర శివార్లలో కోటే జమీల్ రోడ్డులో ఉన్న భీంబర్, జమ్మూ కాశ్మీర్‌లోని ఎల్ఇటి ప్రధాన శిక్షణా కేంద్రం. పూంచ్-రాజౌరి-రియాసి సెక్టార్‌కు ఎల్ఇటి ఉగ్రవాదులను ఆయుధాలను పంపడానికి ఉపయోగించేవారు.

6. మర్కజ్ అబ్బాస్, కోట్లి: ఇది పాకిస్తాన్‌లోని కోట్లిలో ఉన్న జెఇఎమ్ ముఖ్యమైన ఉగ్రవాద స్థావరం. జేఈఎం టాప్ కమాండర్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సన్నిహితుడు హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీ జర్రార్ ఈ మర్కజ్‌కి నాయకత్వం వహిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు వేయడంలో, అమలు చేయడంలో ఖారీ జర్రార్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.

7. మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి: ఇది హిజ్బుల్ ముజాహిదీన్ పురాతన శిక్షణా కేంద్రం. ఇది దాదాపు 150-200 మంది హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తుంది.

8. షావై నల్లా క్యాంప్, ముజఫరాబాద్: ఆక్రమిత కాశ్మీర్‌లోని చెలబండి వంతెన సమీపంలో ఉన్న ఈ ఉగ్రవాద స్థావరం లష్కర్ అత్యంత ముఖ్యమైన శిబిరాలలో ఒకటి. అజ్మల్ కసబ్ సహా 26/11 ముంబైలో దాడి చేసిన ఉగ్రవాదులు ఈ శిబిరంలోనే ఉగ్రవాద శిక్షణ పొందారు. ఈ శిబిరం ఎల్ఇటి కార్యకర్తల నియామకం, నమోదు, శిక్షణ కోసం ఉపయోగిస్తారు. ఇది 2000ల సంవత్సరం నుండి నడుస్తోంది.

9. మర్కజ్ సయ్యద్నా బిలాల్: ముజఫరాబాద్‌లోని ఎర్రకోట ఎదురుగా ఉన్న ఇది ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్ ప్రధాన కేంద్రం. ఈ స్థావరాన్ని ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించే ముందు వారికి రవాణా శిబిరంగా ఉపయోగిస్తారు. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం నిర్వహించాయి. అదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాత్రంతా ఆపరేషన్ సింధూర్‌ను నిరంతరం పర్యవేక్షించారు. ఈ దాడిలో 9 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నాశనం అయ్యాయని సమాచారం.

# ఆపరేషన్ సిందూర్ ప్రభావం విమానాశ్రయాల మూసివేతతో జట్ల ప్రయాణంలో అంతరాయం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7




భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతిస్పందన దాడులు చేపట్టింది. ఈ చర్యల కారణంగా 18 ప్రధాన విమానాశ్రయాలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి, దీనివల్ల ఐపీఎల్ 2025 లో పాల్గొనే జట్ల ప్రయాణానికి తీవ్రమైన సమస్యలు ఏర్పడాయి

విమానాశ్రయాల మూసివేత వల్ల ప్రభావితమైన జట్లు

ఈ పరిణామం ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లపై ఎక్కువ ప్రభావం చూపింది. జమ్మూ, శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, జోధ్‌పూర్, ధర్మశాల వంటి నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయబడటంతో, ఈ జట్లు తమ తదుపరి మ్యాచ్‌ల కోసం ప్రయాణ ఏర్పాట్లను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది

మ్యాచ్ షెడ్యూల్ మార్పులు

ఐపీఎల్ నిర్వాహకులు విమానాశ్రయాల మూసివేత కారణంగా కొన్ని మ్యాచ్‌లను వాయిదా వేయడం లేదా ప్రత్యామ్నాయ ప్రదేశాలకు మార్చడం గురించి ఆలోచిస్తున్నారు. ధర్మశాల, అమృత్‌సర్, జమ్మూ వంటి నగరాల్లో జరగాల్సిన మ్యాచ్‌లు హైదరాబాద్, ముంబై, చెన్నై వంటి నగరాలకు మార్చే అవకాశం ఉంది

జట్లకు ప్రయాణ సమస్యలు

ఐపీఎల్ జట్లు సాధారణంగా ఛార్టర్డ్ విమానాలు ద్వారా ప్రయాణిస్తాయి. కానీ విమానాశ్రయాల మూసివేత కారణంగా రైల్వే లేదా రోడ్డు మార్గాల ద్వారా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంజాబ్ కింగ్స్ తమ తదుపరి మ్యాచ్ కోసం రైల్వే ద్వారా ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రాజస్థాన్ రాయల్స్ బస్సుల ద్వారా జైపూర్ నుంచి ముంబై వెళ్లే యోచనలో ఉంది

భద్రతా చర్యలు

భారత ప్రభుత్వం విమానాశ్రయాల భద్రతను పెంచింది. ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న స్టేడియాల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయబడ్డాయి. జవాన్లు, ప్రత్యేక దళాలు స్టేడియం పరిసరాల్లో అధిక భద్రతా పర్యవేక్షణ చేపడుతున్నారు. మొత్తంగా ఐపీఎల్ 2025పై ఆపరేషన్ సిందూర్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. జట్ల ప్రయాణం, మ్యాచ్ షెడ్యూల్ మార్పులు, భద్రతా చర్యలు వంటి అంశాలు ఐపీఎల్ నిర్వహణను ప్రభావితం చేస్తున్నాయి. ఐపీఎల్ నిర్వాహకులు తదుపరి చర్యలు గురించి త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నారు.

# 24 క్షిపణులు 9 టెర్రర్ క్యాంప్‌లు 24 నిమిషాల్లో ఉగ్రస్థావరాలు నేలమట్టం

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 7

భారతీయ పౌరుల ఊపిరి తీసి హాయిగా సేద తీరుతున్న ఉగ్ర మూకలను ఊచకోత కోసింది ఇండియన్ ఆర్మీ. సరిగ్గా తెల్లవారుజాము సమయంలోఊహించని రీతిలో అటాక్ చేసి ఆ నర రూప రాక్షసుల అంతు చూసింది. 9 ఉగ్ర శిబిరాలపై ఏక కాలంలో 24 క్షిపణులు దాడి చేసి సమస్తం నేలమట్టం చేశాయి. ఇంత విధ్వంసం కేవలం 24 నిమిషాల్లోనే పూర్తవడం విశేషం. పెళ్లై పది రోజులైనా కాకుండా.. సింధూరానికి దూరమైన ఆడబిడ్డ కన్నీటి సాక్షిగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రమూకల అంతు చూసింది ఇండియన్ ఆర్మీ. మే 7వ తేదీన తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల వరకు భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించాయి. కేవలం 24 నిమిషాల్లోనే ఉగ్రమూకల స్థావరాలను నేలమట్టం చేశాయి.

ఇండియన్ ఆర్మీ దెబ్బకు ఉగ్రవాదులు కకావికలం

24 క్షిపణలు ఏక కాలంలో ఎటాక్ చేయడంతో ఉగ్రవాదులు కకా వికలం అయ్యారు. పేలుడు సంభవించిన సమీపంలోని ఉగ్ర వాదులు భయంతో అటూ ఇటూ పరుగులు తీయడం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ జరిగిందని అన్నారు. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు జరిపిన దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. దీనికి ప్రతిచర్యగానే.ఈ అటాక్ అని స్పష్టం చేశారు.

ఈ ఆపరేషన్ వ్యూహంలో మార్పును సూచిస్తుందని కల్నల్ ఖురేషి అన్నారు. 'గత మూడు దశాబ్దాలుగా, పాకిస్తాన్ పీవోజేకే, పాకిస్తాన్ అంతటా రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, శిక్షణా ప్రాంతాలు, లాంచ్ ప్యాడ్‌లు వంటి ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మిస్తోంది. ఈ ఆపరేషన్ ఆ సౌకర్యాలను కూల్చివేసి భవిష్యత్తులో దాడులను నిరోధించడానికి ఉద్దేశించింది' అని ఆమె చెప్పారు. 'భారతదేశంపై మరిన్ని దాడులు జరగబోతున్నాయని మా నిఘా వర్గాలు సూచించాయి. అందుకే.. ఈ ఉదయం ఉగ్రవాద నిర్మూలనా ఆపరేషన్ చేపట్టాం. మా హక్కును మేము ఉపయోగించుకున్నాం. మా చర్యలు తీవ్రతరం కానివి. బాధ్యతాయుంగా ఉన్నాయి. ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలను కూల్చివేయడంపైనే దృష్టిసారించడం జరిగింది.' అని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు.




దాడులు జరిగిన ఉగ్రస్థావరాలివే..

ముజఫరాబాద్, కోట్లి, బహవల్పూర్, రావలకోట్, చక్స్వారీ, భీంబర్, నీలం వ్యాలీ, జీలం, చక్వాల్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేసింది. ఇవన్నీ ఉగ్రవాద శిబిరాలకు స్థావరాలుగా నిఘా సంస్థలు చాలా కాలంగా అనుమానిస్తున్నాయి. ఈ ప్రదేశాలు లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లతో అనుబంధంగా ఉన్నాయని బలమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ రెండు ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో అనేక సంవత్సరాలుగా దాడులకు పాల్పడ్డాయి. ఇక దాడికి గురైన తొమ్మిది ప్రదేశాలలో ఐదు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి. నాలుగు పాకిస్తాన్ ప్రధాన భూభాగంలో ఉన్నాయి. ముఖ్యంగా బహవల్పూర్ జెఎంకు బలమైన కోటగా ప్రసిద్ధి చెందింది. ముజఫరాబాద్, భీంబర్‌లను గతంలో భారత భద్రతా సంస్థలు కాశ్మీర్‌లోకి చొరబడటానికి రవాణా, లాజిస్టిక్స్ పాయింట్లుగా గుర్తించాయి. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం.. ఆపరేషన్ సిందూర్ సూపర్ సక్సెస్ అయ్యింది. లక్షిత స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయి. శిక్షణా శిబిరాలు, ఆయుధ గోదాములు, స్టేజింగ్ సౌకర్యాల ధ్వంసమైనట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ విస్తృతంగా జరిగినప్పటికీ.. పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు.

భారీ నష్టం..

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించగా.. 60 మందికి పైగా గాయపడ్డినట్లు సమాచారం. భూమి నుండి, ఆకాశం నుండి ప్రయోగించే క్షిపణులను ఉపయోగించి భారత్ ఈ దాడులు చేసింది. నిఘా డ్రోన్‌ల ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ.. తక్కువ పౌరుల ప్రాణనష్టంతో లక్ష్య చేధనను నిర్ధారించబడటానికి వీలు కల్పించిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# మున్సిపల్ లైబ్రరీకి సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద రూ 25 లక్షలు

:ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా మున్సిపల్ లైబ్రరీకి రూ 25 లక్షల చెక్కు అందజేత





భీమవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి భీమవరం శివరావు పేటలోని దంతులూరి నారాయణరాజు మున్సిపల్ లైబ్రరీకు కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద రూ 25 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ లైబ్రరీకి ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ 25 లక్షల చెక్కును అందించారు. నూతన సదుపాయాలతో నిర్మితమవుతున్న ఈ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనంపై ఆసక్తి పెంచడానికి పుస్తకాలు చదవడానికి పాఠకులు తప్పనిసరిగా గ్రంథాలయాలను అనుసరిస్తారని అన్నారు. కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ ప్రోగ్రాం ద్వారా రూ 25 లక్షలను మంజూరు చేయడం శుభ పరిణామమని అన్నారు.

కార్యక్రమంలో బ్యాంక్ ఎండీ సీఈవో కే సత్యనారాయణ, డీజీఎం ఎం మాధవరావు, ఏజీఎం పవన్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డిఎన్ రాజు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ విధేయత ఏకాగ్రత ఉండాలి ప్రతిభవంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారు.

:ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ






భీమవరం : నివాస్ న్యూస్ ప్రతినిధి క్రమశిక్షణ విధేయత ఏకాగ్రత కలిగి ఉంటే విద్యార్థులు జీవిత గమనంలో ప్రతిభ వంతులుగా విద్యావేత్తలుగా గుర్తింపబడతారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మరియు రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఈ విద్యా సంవత్సరం పది, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన 64 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 9 కళాశాలల 124 మంది విద్యార్థులకు రాజ్యసభ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలను అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతిభవంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని, నేటి యువత సమాజ ప్రగతికి పాటుపడాలని అన్నారు. గత 32 ఏళ్లుగా ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ మా తండ్రి నరసింహమూర్తి ఆరోజుల్లో చదువుకోలేక పోవడంతో నన్ను విద్యకు ప్రోత్సహించి చదివించారని, ప్రస్తుత తరుణంలో విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతిభవంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని, నేటి యువత సమాజ ప్రగతికి పాటుపడాలని అన్నారు. గత 32 ఏళ్లుగా ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో 124 మంది పదో తరగతి, ఇంటర్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను, మెడల్స్ ను దాతల సహకారంతో అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి, గన్నాబత్తుల శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ, గంధం శ్రీదేవి, అరసవల్లి సుబ్రమణ్యం, కారుమురి సత్యనారాయణ మూర్తి, విజ్జురోతి రాఘవులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌లో భారీ నియామక అవకతవకలు..!

## వెనుకబడిన వర్గాల హక్కులను తొలగించిన కుట్ర..! డైరెక్టర్ బంధుప్రీతి.. ఫిర్యాదు చేసినవారిపై కక్ష సాధింపు చర్యలు..! సీబీఐ దర్యాప్తుకే సమయం ఆసన్నమైందా..?





హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి, బీబీనగర్ ఎయిమ్స్ మే 7:

దేశంలోని ప్రముఖ కేంద్ర ప్రభుత్వ వైద్య విద్యా సంస్థ బీబీనగర్ "అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ"లో ఊహించని విధంగా అవకతవకలు బహిర్గతమవుతున్నాయి. 2021లో విడుదల చేసిన నియామక ప్రకటన ప్రకారం, మొత్తం 183 గ్రూప్-ఏ అధ్యాపక పదవులను నాగర్కర్ కమిటీ సూచించిన రిజర్వేషన్ విధానాన్ని అనుసరించి భర్తీ చేయాల్సి ఉండగా, వాటిని పూర్తిగా నిర్లక్ష్యంగా వదిలేసి, డాక్టర్ వికాస్ భాటియా నేతృత్వంలో నియామకాలు ఎవరికి కావాలో వారికే లబించేలా జరిగాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

రేడియాలజీ, ఆర్థోపెడిక్స్ శాఖల్లోని ప్రొఫెసర్ హోదాలు అనగా ఉపాధ్యాయ ఉన్నత స్థాయి పదవులు ఓబీసీ (వెనుకబడిన వర్గాల) కోటాకు కేటాయించబడినవే. కానీ వాటిని సాధారణ వర్గానికి మార్చి, డైరెక్టర్‌కు సన్నిహితులైన డా. అభిషేక్ అరోరా, డా. మహేశ్వర్ లక్కిరెడ్డిలను నియమించడం తీవ్ర విమర్శలకు లోనవుతోంది. మరింత బాధాకరమైనది ఏమంటే, కంటి వైద్యం (ఆఫ్తాల్మాలజీ) విభాగంలో సాధారణ వర్గానికి చెందిన స్థలాన్ని ఓబీసీ కోటాగా చూపించి, నిజాయితీగా పోటీకి సిద్ధమైన డా. అర్విండ్ మోర్యాకు అన్యాయం చేయడమే కాకుండా, అతనిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం గమనార్హం.

ఈ అన్యాయానికి వ్యతిరేకంగా డా. మోర్యా 2024 డిసెంబరులో కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్లో న్యాయపోరాటం ప్రారంభించారు. అయితే విచారణ ప్రక్రియ మితిమీరిన ఆలస్యానికి గురవుతోంది. ఈ ఆలస్యానికి గల ప్రధాన కారణం డైరెక్టర్ భాటియానే కావచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, డా. మోర్యాపై ఎటువంటి చట్టపరమైన ఆరోపణలు లేకపోయినా, ఉద్యోగ నియమ నిబంధనలను తుంచి, విధుల నుంచి తొలగించడం కక్ష సాధింపునకు నిదర్శనంగా ప్రజల్లో స్పందన వ్యక్తమవుతోంది.

ఈ నియామక ప్రక్రియలో వర్గాల ప్రాతినిధ్యం రిజర్వేషన్ విధానాన్ని తప్పుగా వర్తించటం, విధివిధానాలను విస్మరించడం, కేంద్ర ఆరోగ్యశాఖ అనుమతి పొందినట్లు నకిలీ పత్రాలు తయారు చేయడం వంటి చర్యలన్నీ ఎయిమ్స్ బీబీనగర్‌లో పాలనా విధానం పూర్తిగా విచ్ఛిన్నమైందనే సంకేతాలను ఇస్తున్నాయి.

ప్రజలందరికీ న్యాయంగా వైద్యం, విద్య లభించాలంటే, ప్రభుత్వ వైద్య విద్యా సంస్థలలో సామాజిక న్యాయం, సమానత్వం, నైతిక విలువలు బలంగా ఉండాలి. కానీ ఇక్కడ రిజర్వేషన్‌ను దుర్వినియోగం చేసి, వెనుకబడిన వర్గాల ఆశలపై నీళ్లు జల్లినట్టే అయిందన్నది పెద్ద వాస్తవం. ఇది కేవలం ఉద్యోగ నియామక తప్పిదం కాదని, సామాజిక హక్కులను అపహరించిన ఘోర చరిత్రగా నిలిచిపోతుంది.

ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని ప్రజలు, విద్యార్థులు, మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే, నిజాయితీగా వ్యవహరించిన డా. మోర్యాకు న్యాయం జరగేవరకు పోరాటం నిలకడగా సాగుతుందని స్పష్టమవుతోంది.

ఎయిమ్స్ బీబీనగర్ వంటి సంస్థలు ప్రజలకు న్యాయవంతమైన సేవలు అందించాలంటే, ఇలాంటి తప్పుదారులను వెంటనే ప్రశ్నించాలి, బాధ్యులను శిక్షించాలి. అప్పుడే ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టవచ్చు.

# మొగదారమ్మ సిడిమాను ఉత్సవాలలో నిబంధనలను ఉల్లంఘించినవారి పై కఠిన చర్యలు తప్పవు







రేపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మోగదారమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలలో భాగంగా గౌరవ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు రేపల్లె డిఎస్పి శ్రీ ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొగదారమ్మ దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ పోలీస్ వారికి సిడిమాను ఉత్సవాలలో భాగంగా దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని తెలియపరచనారు. తిరుణాల సందర్భంగా ఊరేగింపు సమయాలలో ఎవరూ కూడా గజ్జలు, కర్రలు మరియు ఆయుధాలు లాంటివి తీసుకురాకూడదని అలా ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ఉత్సవాలలో ఆయుధాలు తీసుకువస్తే వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలియజేసినారు తిరుణాల సందర్భంగా పోలీసువారి పటిష్టమైన బందోబస్తు తో పాటు దేవస్థాన కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో వాలంటరీను కూడా నియమించడం జరుగుతుందని తెలియపరచినారు. అదేవిధంగా ఉత్సవాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి సీసీ కెమెరాలు మరియు డ్రోన్ల వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందనీ అన్నారు తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యకలాపాలలో ఎటువంటి అశ్లీనత ప్రదర్శించరాదని తెలియజేసినారు. తిరుణాల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ఎటువంటి చర్యలు చేపట్టిన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత వ్యక్తుల మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును అని అదే విధంగా తిరణాలకు వచ్చే భక్తులకు,మహిళలకు, చిన్న పిల్లలకు ,వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థాన కమిటీ పెద్దలకు ఆదేశించడం అయినది. ఈ సమావేశంలో రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు, దేవస్థానం కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు, మరియు బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మరియు మొగదారమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుప్రమాదాలనియంత్రణకు కార్యాచరణప్రణాళిక రూపొందించాలి : మంత్రి పార్థసారథి



ఏలూరుజిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి జాతీయ రహదారిపై ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటి నియంత్రణకు వెంటనే అధికారులు కార్యాచర ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య , చింతమనేని ప్రభాకర్, జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్ లతో కలిసి అధికారులతో ప్రమాదాల నివారణపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రమాదాల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమన్నారు. ఏలూరు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దెందుకు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరూ కలిసి రావాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన దాబా , హొటల్స్, అనుమతి లేని ప్రదేశాలలో భారీ వాహనాల పార్కింగ్, వాహనాల అతివేగం, తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. హైవే పెట్రోలింగ్ నిరంతరం నిఘా ఉండాలని, రాత్రి సమయాలలో వెలుతురు ఎక్కువగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎక్కువ లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలపర్రు నుండి గుండుగొలను వరకు జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు లేని ప్రదేశాలలో సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా సంభవించే బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగం ప్రమాద కారణమని, జాతీయ రహదారిపై అతివేగం నియంత్రించేందుకు స్పీడ్ గన్ లను ఏర్పాటుచేసి, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వాహనదారులపై కేసులు నమోదు చేయాలన్నారు.

# బాలికలకు విద్య అవసరం



రాయవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి బాలికలకు విద్య చాలా అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. సునీత, హెల్త్ ఎడ్యుకేటర్ సరోజినీ అన్నారు. మండలంలోని వెదురుపాక గ్రామంలో మంగళవారం జరిగిన కిశోరి వికాసం ( 2 )లో భాగంగా బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. కౌమార దశలో కలిగే మార్పులు, రక్తహీనత, లింగ వివక్షత, లైంగిక విద్య గూర్చి తెలిపారు. మహిళా కార్యదర్శి లక్ష్మి సురేఖ బాల్యవివాహాలు, చట్టాలు గూర్చి వివరించారు, ఈకార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.